# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కందుకూరు

## సంగ్రహణాత్మక మదింపు -2 (2014-15)

## 8వ తరగతి – తెలుగు

విద్యార్థి పేరు :-------------------------- సమయం : 2½

క్రమసంఖ్య :-------------- మార్కులు :100

| విద్యా ప్రమాణాలు | వినడం ఆలోచించి మాట్లాడడం | ధారళంగా చదవడం అర్థం చేసుకోవడం | స్వీయ రచన | సృజనాత్మకత | పదజాలం | ప్రశంస | భాషాంశాలు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | I మౌఖికం | II అ, ఆ, ఇ | III అ, ఆ | IV 1,2,3 | V అ, ఆ,ఇ.ఈ,ఉ | మౌఖికం | VI అ, ఆ,ఇ,ఈ,ఉ | |
| కేటాయించిన మార్కులు | 05 | 20 | 30 | 20 | 10 | 05 | 10 | 100 |
| పొందిన మార్కులు | | | | | | | | |
| గ్రేడు | | | | | | | | |

I. మౌఖిక పరీక్ష – 10 మార్కులు

అ) వినడం మాట్లాడడం – 5 మార్కులు

ఆ) ప్రశంస – 5 మార్కులు

రాత పరీక్ష– 90 మార్కులు

II. చదవడం – రాయడం (20 మార్కులు

అ) క్రింది పేరా చదివి ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 5×2 = 10 మా·

సాహిత్యం అనే మాటకు అర్థం తెలుసుకుందాం హితాన్ని/మేలును చెప్పేదే సాహిత్యం. ఏది మంచో, ఏది చెడో చెప్పి ప్రజల్ని మంచి మార్గంలో నడిపించే సాహిత్యం వేదాలు ప్రజల్ని ఇలా చేయి అని శాసిస్తాయి. సత్యం వద! ధర్మం చర! అంటే సత్యాన్నే పలుకు! ధర్మాన్నే ఆచరించు! ఇలా నిర్దేశిస్తూ చెప్తాయి వేదాలు. పురాణాలు ఇతిహాసాలలో ఉండే కథలు కూడా మంచినే చేస్తాయి. అవి మనకు మంచి మిత్రుడిలా సలహా యిస్తాయి. కావ్యాలు కూడా సున్నితంగా మన మనస్సుకు ఎక్కేటట్లుగా మంచిని బోధిస్తాయి. వేదపురాణేతి హాసాలు. కావ్య నాటకాదులు అన్ని భిన్న సాహిత్య ప్రక్రియలు.

1. పై పేరా ప్రధానంగా ఏ విషయం గురించి చెబుతున్నది?

2. సాహిత్యం చదవడం వల్ల ప్రయోజనం ఏమిటి?

3. ప్రజల్ని శాసించేవి ఏవి?

4. మంచి మిత్రుడిలా మనకు సహాయపడేవి ఏవి?

5. ఇంతవరకు మీరు తెలుసుకున్నా విభిన్న సాహితీ ప్రక్రియలను పేర్కొనండి?

ఆ) క్రింది పద్య భావాన్ని చదివి 5 ప్రశ్నలు తయారు చేయండి. 5×1=5 మా

శ్రీ కాళహస్తీశ్వరా! తినడానికి అడిగితే ఎవరైనా ఇంత బిచ్చం పెడతారు. నివసించడానికి గుహలున్నాయి. వస్త్రాలు వీధుల్లో దొరుకుతాయి. తాగడానికి నదులలో తియ్యని నీరు ఉంది. మానవులను కాపాడడానికి నీవున్నావు. అయినా ఈ ప్రజలు రాజులను ఎందుకు ఆశ్రయిస్తున్నారో తెలియడం లేదు.

1.

2.

3.

4.

5.

ఇ) క్రింది పద్యాన్ని చదివి భావాన్ని సొంతమాటలలో రాయండి. 5 మా.

ఆయతపక్ష తుండహతి నక్కులశైలము లెల్ల నుగ్గుగా
జేయు మహాబలంబును బ్రసిద్ధియునుం గల నాకు నీపనిం
బాయక నీవునం దవడు బాముల మోవను, వారికింబనుల్
సేయను నేమి కారణము సెప్పుము దీనింబయోరుహాననా!

III. స్వీయ రచన ( 30 మార్కులు)

అ) క్రింది వ్యాసరూప ప్రశ్నలలో ఏదైనా రెండింటికి సమాధానాలు రాయండి. 2×10 = 20 మా.

1. మన సంస్కృతి గొప్పదనాన్ని చెప్పే అంశాల్ని విశ్లేషిస్తూ అభిప్రాయం రాయండి?
2. తల్లిదండ్రులు ఇతరులతో పోటీపడుతూ పరుగెడుతున్న నేటి సమాజంలో పిల్లల పరిస్థితులేమిటి?
3. సత్యసంధుడు, విధ్యాధికుడు, కరుణపయోనిధి అని హరిశ్చంద్రుణ్ణి కీర్తించారు కదా! మన సమాజంలోని వ్యక్తులు అందరు ఈ గుణాలతో ఉంటే ఈ సమాజం ఎలా ఉంటుందో ఊహించి రాయండి?

ఆ) క్రింది లఘు ప్రశ్నలలో ఏవైన ఐదింటికి సమాధానాలు రాయండి. 5×2 = 10

1) దుందుభినది ప్రవహించినప్పుడు ఏవేవి ఎలా స్వాగతం పలికాయి?
2) యోగ్యులైన పిల్లలవల్ల తల్లిదండ్రులకు కలిగే ప్రయోజనాలు ఏమిటి?
3) కార్మికులంటే ఎవరు? వారి జీవన విధానం ఎలా ఉంటుందో ఆలోచించి రాయండి?
4) జవహర్‌లాల్ నెహ్రూ "అంజంతా మనను ఏదో స్వాప్నిక జగత్తులోకి తీసుకోపెళుతుంది" అన్నాడు. ఆయన ఈ మాట ఎందుకు అన్నాడో రాయండి?
5) మంచి పంటలు పండడానికి రైతు చేసే శ్రమ ఎలాంటిదో వివరించండి?
6) ప్లాస్టిక్ వినియోగాల వల్ల వచ్చే ప్రమాదాలేంటి?

IV. సృజనాత్మకత (20 మార్కులు)

క్రింది ప్రశ్నలలో ఏదైనా రెండింటికి సమాధానాలు రాయండి. 2×10 = 20 మా.

1) మీరు చూసిన ఒక దర్శనీయ స్థలాన్ని కొనియాడుతూ నీవు కూడా తప్పక చూడవలసిందిగా తెలుపుతూ మీ మిత్రుడికి లేఖ రాయండి?
2) అమ్మకోసం పాఠం ఆధారంగా గరుడునికీ కద్రువ కుమారులకూ మధ్య జరిగిన చర్చను సంభాషణ రూపంలో రాయండి?
3) మీ పాఠశాలలో జరిగే భాషోత్సవాలకు ప్రముఖ భాషావేత్త ముఖ్య అతిథిగా వచ్చారు. సాహిత్యానికి సంబంధించిన కొన్ని విషయాలను తెలుసుకోవాలని ఆయన్ను ఇంటర్వ్యూ చేసే అవకాశం మీకు కలిగింది. ఆయన్ని ఇంటర్వ్యూ చేయండి.

V. పదజాలం మరియు భాషాంశాలు (20 మార్కులు)

ఎ) పదజాలం (10 మార్కులు)

అ) క్రింది వాక్యాలలో గీతగీచిన పదానికి అర్థాన్ని రాసి దానితో ఒక వాక్యం రాయండి.

1. ఆకాశంలో మబ్బులు <u>ముసిరాయి</u>

జ. --------- ----------

2. వెంకట్రావుకు పెట్టే <u>దండం</u> లో పెత్తందార్లకు పెట్టే దండంలో తేడా ఉంది.

ఆ) క్రింది వాక్యాలలో ఒకే అర్థాన్ని ఇచ్చే పదాలను రాయండి.

1. ఏనుగు తొండం పొడవు. గజము కళ్ళు చిన్నవి. కరిచెవులు పెద్దవి. హస్తిపై తిరుపతి కవులను ఊరేగించారు.

2. ధరణిపై ప్రాణికోటి జీవిస్తున్నది. భూమిపై పంటలు పండుతాయి. వసుధకు ఓర్పు ఎక్కువ. పుడమి తల్లి పంటింది.

ఇ) గీత గీచిన పదాలకు వికృతులు రాసి వాక్యాల్లో ప్రయోగించండి.

1. శారీరకమైన పనులు చేయడానికి <u>శక్తి</u> అవసరం.

2. ఎప్పటికైనా ధర్మమే జయిస్తుంది.

ఈ) క్రింది వాక్యాలలో గీతగీచిన పదాలకు వేరువేరు అర్థాలనిచ్చే పదాలను రాయండి.

1. కరములు మోడ్చి నమస్కారం చేస్తాం.

2. ఉగాది తెలుగువారికి నూతన వర్షం

ఉ) క్రింది పదాలను ఉపయోగిస్తూ సొంతవాక్యాలు రాయండి.

1. చదువు - ధనం
2. దుష్టుడు - మార్గం

బి) భాషాంశాలు ( 10 మార్కులు)

అ) క్రింది వాటిని అడిగిన విధంగా సమాధాన మిమ్ము

1. పురుషోత్తముడు (పదాన్ని విడదీసి సంధిపేరు రాయుము)

2. పిల్లలు + అందరూ (కలిపి రాయండి)

ఆ) క్రింది వాటిని అడిగిన విధంగా సమాధానం రాయండి.

1. రాజభటుడు (విగ్రహ వాక్యం రాయండి)

2. తల్లిదండ్రులు (సమాసం పేరు రాయండి.

ఇ) అలంకారాన్ని గుర్తించి రాయండి.

పొలాల నన్నీ, హలాల దున్నీ,
ఇలాతలంలో హేమం పిండగ

ఈ) క్రింది వాటిని అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

1. బాలురచే సెలవు తీసుకోబడింది (కర్తరి వాక్యం రాయండి)

2. వాల్మీకి రామాయణాన్ని రచించాడు (కర్మణీ వాక్యం రాయండి)

ఉ) క్రింది వాక్యం చదివి అది ఏ వాక్యమో రాయండి.

1. పుష్ప అన్నం తిని నిద్రపోయింది.
2. కష్టపడి పనిచేస్తే ఫలితం దానంతటదే వస్తుంది.

ఊ) క్రింది పదాన్ని లఘు, గురువులను గుర్తించండి.

తనకు ఫలంబు లేదని యెదందల పోయడు కీర్తిగోరునా